దేవిప్రసాద్‌కు కలెక్టర్ అభినందనలు

తిరుపతి టౌన్ : మే ఒకటో తేదీ నుంచి రెండు రోజుల పాటు సింగపూర్‌లో జరిగే ఐస్ స్కేటింగ్‌లో పాల్గొననున్న క్రీడాకారుడు దేవిప్రసాద్ గురువారం కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డిని కలిసారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా సముదాయం ప్రోత్సాహంతో జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయిలో స్కేటింగ్‌లో దేవిప్రసాద్ ఖ్యాతిగడించారు. తల్లిదండ్రులు, స్కేటింగ్ కోచ్ ప్రోత్సాహంతో ఇంతటి ఘనతను సాధించిన దేవిప్రసాద్‌ను కలెక్టర్ అభినందించారు. తిరుపతి జిల్లాకు మంచిపేరు తేవాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జేసీ డికె బాలాజీ, జిల్లా స్పోర్ట్స్ అధికారి సెట్విన్ సిఇఒ మురళీకృష్ణరెడ్డి, శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఎఒ సయ్యద్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ పి.అనురాధ, స్కేటింగ్‌కోచ్ విజి ప్రేమ్‌నాథ్ దేవిప్రసాద్‌ను అభినందించారు.

108లో ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

అరబిందో ఎమర్జెన్సీ 108 సర్వీసులో పైలెట్, ఈఎంటీ ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆ సంస్థ యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. హెవీ లేదా బ్యాడ్జ్ లైసెన్స్ కలిగి పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు పైలెట్ పోస్టులకు, ఈఎంటీ పోస్టులకు బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ ఎంఎల్టీ, బీఫార్మశీ చేసిన వారు దర ఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తిరుపతి జిల్లాలోని వాకాడు, చిల్లకూరు, గూడూరు, నాయుడుపేట, పెళ్లకూరు, బీఎన్ కండ్రిగ, కేవీబీపురం, రామ్ భగీచ(తిరుమల), మోకాళ్ళ మెట్టు(తిరుమల), తొట్టంబేడు, వరదయ్యపాళెం, గూడూరు, తడ, సూళ్లూరుపేట, వెంకటగిరి, బాలాయపల్లి, చిట్టమూరు మండలాల్లో పనిచే సేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 31వ తేదీ లోపు అరబిందో సంస్థల ప్రధాన మెయిల్ ఐడిలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు పంపాల్సిన అభ్యర్థులు 'హెచ్‌ఆర్ డిపార్ట్మెంట్, అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్, ఇజ్జత్ నగర్, ఖనమెట్, హైటెక్స్ రోడ్, శేర్లింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500032, ఫోన్-040 22888888, మెయిల్ చిరునామాకు పంపాలని సూచించారు.

శ్రీసిటీ ఎమ్‌డీకి 'ది మోస్ట్ ప్రామిసింగ్ బిజినెస్ లీడర్స్ ఆఫ్ ఆసియా' అవార్డు

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

ఎకనామిక్ టైమ్స్‌కు చెందిన ఇటి ఎడ్జ్ సంస్థ నిర్వహించిన "ది ఎకనామిక్ టైమ్స్ ఏషియన్ బిజినెస్ లీడర్స్ కాంక్లేవ్ 2022-2023" 7వ ఎడిషన్ అవార్డ్స్ కార్యక్రమంలో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి ప్రతిష్టాత్మక 'ది మోస్ట్ ప్రామిసింగ్ బిజినెస్ లీడర్స్ ఆఫ్ ఆసియా' అవార్డు లభించింది. ముంబైలో జరిగిన కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేశారు. వ్యాపార విస్తరణలో దేశ విదేశాలలో పెను ప్రభావాన్ని చూపిన అసాధారణ నాయకత్వానికి గుర్తింపుగా ఈ అవార్డును అందించారు. తనకు దక్కిన ఈ గౌరవాన్ని తమ టీమ్ మొత్తానికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

భగత్‌సింగ్ యువతకు స్ఫూర్తి కావాలి

భగత్‌సింగ్ యువతకు స్ఫూర్తి కావాలని, తెల్లదొరలకు ఎదురొడ్డి ప్రాణాలను సైతం త్యజించిన భగత్‌సింగ్, సుఖ్‌దేవ్‌ల త్యాగం వృథా కానివ్వకుండా, మతోన్మాద బిజెపిని తరిమికొట్టాలని నేతలు పిలుపునిచ్చారు. సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్‌సింగ్, సుఖ్‌దేవ్‌చిత్రపటాలకు జిల్లావ్యాప్తంగా నివాళి అర్పించారు.

ప్రజాశక్తి - తిరుపతి అర్బన్, యంత్రాంగం

శ్రీకాళహస్తిలో...దేశం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన భగత్ సింగ్, సుఖదేవ్‌ల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని సిపిఎం డివిజన్ ఇంచార్జి అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం భగత్ సింగ్, సుఖదేవ్ ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ దేశం నేడు మతోన్మాద, కార్పొరేట్ శక్తుల కబంధ హస్తాల్లో నలిగిపోతోందన్నారు. ఆనాడు దేశం కోసం తెల్ల దొరలకెదురొడ్డి ప్రాణాలను సైతం త్యజించిన భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని దేశాన్ని కాపాడుకోవాల్సిన సామాజిక బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ నాయకుడు షరీఫ్, సీపీఎం పట్టణ కార్యదర్శి గంధం మణి, పి. రాజా, కుమార్, వెలివేంద్రం, ఈశ్వరయ్య, అన్వర్ బాషా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కెవిబిపురంలో... సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో కెజిబివి పాఠశాల కస్తూరిపురం ఎస్టీ కాలనీ కోవనూరులో నివాళి అర్పించారు. మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులు కాంతి కిరణం షాహిద్ భగత్‌సింగ్‌కు జోహార్లు అర్పించారు. అతి చిన్న వయస్సులోనే స్వతంత్ర సంగ్రామంపై చెరగని ముద్ర వేసి బ్రిటీష్ ముష్కరుల గుండెల్లో దడ పుట్టించారన్నారు. ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వాన్ని ప్రాణభిక్ష పెట్టమని వేడుకొంటే ఉరి శిక్ష తప్పుతుందని తెలిసినా తలవంచని ధీరుడన్నారు.

తిరుపతి అర్బన్ : పార్లమెంట్‌లో భగత్‌సింగ్

సత్యవేడులో...

విగ్రహాన్ని పెట్టాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, జిల్లా అధ్యక్షులు ఎం.నరేంద్ర అన్నారు. తిరుపతి ఎంజిఎం ఉన్నత పాఠశాలలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆకలి లేని సమాజం కావాలని పెద్దఎత్తున పోరాటానికి నాంది పలకాలన్నారు. తిరుపతిలో భగత్‌సింగ్ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. భగత్‌సింగ్ బ్లడ్ డోనర్స్, భగత్‌సింగ్ ఉచిత ట్యూషన్ పేరుతో విద్యాదానం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ గోపీచంద్, భాస్కర్, అక్బర్, సునీల్, జనార్ధన్‌రెడ్డి, బండి మధుసూదన్‌రెడ్డి, ఎంజిఎం స్కూల్ హెడ్‌మాస్టర్ మురగన్ పాల్గొన్నారు.

సత్యవేడులో... సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు డి.అరుణాచలం, మండల కార్యదర్శి ఎం.రమేష్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ, బాలసుధాకర్, మూర్తి, శశి, భాగ్యరాజ్ పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : యువత అంతా భగత్‌సింగ్ అడుగుజాడల్లో నడవాలని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు ఆర్.వెంకటేష్ పేర్కొన్నారు. పుత్తూరు డిగ్రీ కాలేజీలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు హరి, దేవా, దేవేంద్ర, రాజేష్ పాల్గొన్నారు.

నాయుడుపేటలో... సిఐటియు కార్యాలయంలో నివాళి అర్పించారు. నాయకురాలు వాణెమ్మ, శివకవి ముకుంద, చాపల వెంకటేశ్వర్లు, చంద్రకళ, పుట్టయ్య,రమణయ్య, సుబ్రమణ్యం, అల్లెయ్య, మోహన్, ప్రతాప్ పాల్గొన్నారు. నేటి యువత భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

గూడూరు టౌన్ : భగత్‌సింగ్ స్ఫూర్తి యువతకు ఆదర్శమని నాయకులు వెంకటరామిరెడ్డి, యాదగిరి పేర్కొన్నారు. గురువారం సిపిఎం కార్యాలయంలో శాఖా కార్యదర్శి జోగి శివకుమార్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. భారతమాత దాస్య విముక్తి కలిగించే పోరాటంలో తెల్లవాడి గుండెలను చీల్చి చెండాడిన వీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పామంజి మణి, ముత్యాలయ్య, ఎం.వెంకట్రావు, ప్రసాద్, రమణయ్య, సురేంద్ర పాల్గొన్నారు.

రేణిగుంటలో... తారకరామనగర్‌లోనూ, రేణిగుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత, బాలుర బాలికల

భగత్‌సింగ్ ట్యూషన్ సెంటర్‌లో..

పాఠశాలల్లో భగత్‌సింగ్ వర్థంతిని నిర్వహించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఐద్వా నాయకురాలు సత్యశ్రీ మాట్లాడుతూ కార్పొరేట్ దోపిడీ పెరిగిన నేటి స్థితిలో నిలదీసే, అడ్డుకునే యువత రావాలంటే భగత్‌సింగ్ ఆలోచనలలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒ.వెంకటరమణ, శివానందం, లక్ష్మీ, రాజశేఖర పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో... గోవర్ధనపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 35 మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని బెటర్ ఎడ్యుకేషన్ ఫర్ పూర్ చిల్డ్రన్ వ్యవస్థాపకులు రియాజ్ అందించారు.స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యను అభ్యసించి పైకి ఎదగాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు గున్నయ్య, వ్యాయామ ఉపాధ్యక్షులు ముద్దుకృష్ణ, ఉపాధ్యాయులు శరవణకుమార్, సభ్యులు అబ్దుల్లా, బహుదూర్ పాల్గొన్నారు.

గూడూరులో..

బడ్జెట్ అంచనాలపై స్టాండింగ్ కమిటీ ఆమోదం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి నగరపాలక సంస్థ 2023-2024 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ అంచనాలు, అదేవిధంగా 2022-2023 ఆర్థిక సంవత్సరపు సవరించిన బడ్జెట్ అంచనాలపై చర్చించి, శనివారం జరగనున్న కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టి కౌన్సిల్ ఆమోదంతో ముందుకు వెళతామని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెడుతున్న బడ్జెట్ విషయాలపై గురువారం సాయంత్రం నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటి ప్రత్యేక సమావేశంలో మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, స్టాండింగ్ కమిటి సభ్యులు పాల్గొని చర్చించారు. ఆదాయ వనరులను పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి ఆ స్థలాలకు పన్నులు విధించి కార్పొరేషన్‌కు ఆదాయం పెంచేలా చూడాలని చర్చించారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటి సభ్యులు ఎస్.కె.బాబు, నరసింహచారి, గణేష్, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి కె.ఎల్.వర్మా, మేనేజర్ చిట్టిబాబు, సెక్రటరీ రాధిక,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికష్ణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు బాలసుబ్రహ్మణ్యం, షణ్ముగం పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఉద్యోగిపై కత్తులతో దాడి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేసే ప్రస్తుత జూనియర్ అసిస్టెంట్ మునిరాజాను గురువారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. స్థానికుల కథనం మేరకు... రాయల్‌నగర్‌లో నివాసం ఉంటున్న మునిరాజా ఉదయం 10 గంటలకు ఫోన్లో మాట్లాడుతూ అపార్టుమెంట్ నుంచి బయటకు రాగానే గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్రవాహనంలో హెల్మెట్ ధరించి ఢీకొట్టారు. వాహనంలో ఉన్న కత్తులు తీసుకుని తల నరకడానికి ప్రయత్నించారు. మునిరాజా హఠాత్తుగా వంగడంతో ముఖంపై కోసుకుపోయింది. మరో ఇద్దరు ద్విచక్రవాహనంలో వచ్చి కత్తులతో దాడి చేయగా కుడిచేయి, నడుము వద్ద, కాళ్లమీద కత్తిగాట్లు ఉన్నాయి. మునిరాజా కింద పడిపోవడంతో పక్కనే ఉన్న పొలంపనులు చేసే వ్యక్తి దుండగులను అడ్డుకుని పెద్ద రాయి తీసుకుని వారి మీద విసిరాడు. అరుపులు కేకలు వేయడంతో మునిరాజా నివాసం ఉంటున్న అపార్టుమెంట్ వాసులు అందరూ దుండగులను పట్టుకోడానికి ప్రయత్నించారు. కుటుంబసభ్యులు హుటాహుటిన రుయాకు తరలించారు. అక్కడనుంచి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స కోసం తరలించారు. అయితే పోలీసులకు ఫిర్యాదు చేయలేదని సమాచారం. విషయం తెలుసుకున్న మున్సిపల్ రెవెన్యూ అధికారి కెఎల్ వర్మ ఆస్పత్రికి వెళ్లి మునిరాజాను పరామర్శించారు. హత్యకు చేయడానికి వచ్చినవారు ఎవరన్నది తేలాల్సి ఉంది. మునిరాజాకు సంబంధించిన ఆస్తులు రామచంద్రాపురం మండలంలో పొలాలు ఉన్నట్లు ఉద్యోగులు చెబుతున్నారు. మునిరాజా పొలాలు కొనుగోలు చేయడానికి కొంతమంది రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కొన్ని రోజులుగా వీరితో గొడవలు ఉన్నట్లు కార్పొరేషన్ కార్యాలయం చర్చ జరుగుతోంది. రెక్కి నిర్వహించి దాడికి పాల్పడినట్లు సమాచారం. గతంలోనూ ఇతనిపై దాడులు జరిగినట్లు సమాచారం. మున్సిపల్ ఉద్యోగిపై కత్తులతో దాడి చేయడం ఇదే ప్రథమం. కమిషనర్ అనుపమ అంజలి, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, భూమన అభినయ్‌రెడ్డి ఈ ఘటనపై ఆరా తీసినట్లు తెలుస్తోంది.



మునిరాజా (ఫైల్‌ఫొటో)

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

దీర్ఘ కాలికంగా పెండింగులో ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ నేతలు విజ్ఞప్తి చేశారు. 'సేవ్ జర్నలిజం' దినోత్సవం పురస్కరించుకుని శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో కేఎస్ రామారావును కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ కార్పో రేట్ శక్తుల నుంచి పత్రికా రంగాన్ని కాపాడాలని కోరారు. సంపాదకులు, జర్నలిస్టులపై దాడులు జరగకుండా చూడాలనీ, కేంద్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ పునరుద్ధించాలని కోరారు. అదేవిధంగా కేంద్రం, రాష్ట్రాల్లో జర్నలిస్టుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలనీ, పత్రికా స్వేచ్ఛను పరిరక్షించాలనీ, కొవిడ్ సమయంలో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పాసులను తక్షణం పునరుద్ధరించాలనీ, కొవిడ్ తో మతి చెందిన జర్నలిస్టు కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. 2023వ సంవత్సరానికి అక్రిడిటేషన్ కమిటీలో జర్నలిస్ట్ యూనియన్ లను భాగస్వామ్యం చేసి నూతన అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కామేష్, సీనియర్ పాత్రికేయులు రహంతుల్లా, ఎంవీ రమణ, వలిపి శ్రీరాములు, కాకి అంకయ్యతో పాటు మల్లెంబాకం మునికష్ణారెడ్డి పాల్గొన్నారు.

రీసర్వే వేగవంతం చేయాలి

తిరుపతి టౌన్ : లక్ష్యాల మేరకు గ్రామాల్లో నిర్దేశించుకున్న గడువు లోపు రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలనిసిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ అన్నారు. హద్దురాళ్లు నాటే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. గురువారం సిసిఎల్ఎ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జేసీ డికె బాలాజీ, డిఆర్ఒ శ్రీనివాసరావు, జిల్లా సర్వే అధికారి జయరాజ్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియలో భాగంగా జిల్లాలో 1050 గ్రామాలకు గాను 250 గ్రామాల్లో డ్రోన్‌ల ద్వారా రీ సర్వే ప్రక్రియ జరుగుతుందన్నారు.

అపాచీలో కొరవడిన ఉద్యోగభద్రత

సూళ్లూరుపేట : తడ మండలం మాంబట్టులో ఉన్న అపాచీలో ఏటా ఎంతమంది ఉద్యోగులను తీసుకుంటారో, ఎంతమందికి ఉద్వాసన పలుకుతారో యాజమాన్యం వెల్లడించాలని సిఐటియు నాయకులు ఎస్.సాంబశివరావు ఓ ప్రకటనలో డిమాండ్‌చేశారు. 15వేల మంది సిబ్బంది పనిచేస్తారని అంచనా ఉందన్నారు. ఉద్వాసన పలకడంలో ఐదేళ్లలోపు సర్వీసున్న వారు ఎక్కువమంది ఉంటారన్నారు. ఇటీవల దాదాపు మూడువేల మందిని ఏడాదిలోపు సర్వీసున్న వారిని పూర్తి పేమెంట్లు ఇచ్చి తొలగించిందన్నారు. కడప జిల్లా పులివెందులలోనూ రెండువేల మందికి, తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం ఇనగలూరులో పదివేల మందికి ఉపాధి కల్పించేలా ఈ ఏడాది ఉత్పత్తి ప్రారంభించాల్సి ఉందన్నారు. తొలగిస్తున్న కార్మికులకు నూతన బ్రాంచిల్లో అవకాశం కల్పించవచ్చని, అలాగాకుండా ఏటా సిబ్బందిని ఎందుకు తొలగిస్తున్నారో యాజమాన్యం సమాధానం చెప్పాలని కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

సూళ్లూరుపేట : పట్టణంలోని హెలీ క్రాస్ వద్ద జాతీయరహదారి జంక్షన్‌లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరగడాన్ని నివారించడానికి హైవే జంక్షన్ ను గురువారం అధికారులు పరిశీలించారు. పట్టణ వైసీపీ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్ రెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డితో పాటు మునిసిపల్ కమిషనర్ నాగిశెట్టి నాగేంద్ర కుమార్, సూళ్లూరుపేట ఎస్సై రవిబాబు, కౌన్సిలర్ మిజురు రామకష్ణ రెడ్డి హెలీ క్రాస్ వద్ద జంక్షన్‌ను దాటడానికి ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించారు. నెల్లూరు వైపు వెళ్లే వాహనాలకు, చెన్నయ్ వైపు నుంచి పట్టణంలోకి వచ్చే వాహనాలకు సర్వీసు రోడ్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కౌన్సిల్ ద్వారా ప్రతిపాదన పంపనున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి తెలిపారు.

దుఃఖ(శెట్టి)పల్లికి మోక్షం లభించేనా..?

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

శెట్టిపల్లి కార్పొరేషన్‌లో విలీనమయ్యిందన్న సంతోషం స్థానికంగా వారిలో లేదు.. ప్రభుత్వం బలవంతంగా ల్యాండ్‌పూలింగ్‌కు భూములు తీసుకోకుండా ఉంటే విలీనం అయినందుకు కోట్ల రూపాయలను కళ్ల చూసుకునేవాళ్లు. అలాగాకుండా ల్యాండ్‌పూలింగ్ పేరుతో ఎకరాకు 362 అంకణాలను (30.16 సెంట్లు) మాత్రమే రైతులకు ఇచ్చింది. కార్పొరేషన్‌లో విలీనం అయితే పన్నుల భారం తప్పదని పేద, మధ్యతరగతి ప్రజల్లో భయం నెలకొంది. పాలకుల ఏకపక్ష నిర్ణయం కారణంగా 251 మంది రైతులు, 2,206 మంది ఇళ్లస్థలాల కొనుగోలుదారులు ఇప్పటికీ శెట్టిపల్లి భూముల సమస్య పరిష్కరించకపోవడంతో అధికార, ప్రతిపక్ష పార్టీల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇళ్లు కట్టుకోవాలన్నా మార్టిగేజ్ కావు. మార్టిగేజ్ అయితేనే బ్యాంక్ రుణాలను ఇస్తుంది. అలాగే ప్రభుత్వం రిజిస్ట్రేషన్లనూ నిషేధించింది. దీంతో సొంత ఆస్తి చేతిలో ఉన్నప్పటికీ బిడ్డల పెళ్లిళ్లు చేయలేక, సొంత అవసరాలకు, అనారోగ్య సమస్యలకు అమ్ముకోలేక ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ప్రస్తుతం విలీనంతో అయినా పాలకులు శెట్టిపల్లి భూసమస్యను పరిష్కారం చేస్తారన్న ఆశతో ఉన్నారు.

తిరుపతి అర్బన్ మండల పరిధిలో నాలుగు పంచాయతీలు పూర్తిగా విలీనమయ్యాయి. గతంలో శెట్టిపల్లె, రాజీవ్‌నగర్, తిమ్మినాయుడుపాలెం, ఎమ్మార్‌పల్లె పంచాయతీలు తిరుపతి అర్బన్ పంచాయతీలుగా ఉండేవి. తిరుపతి మున్సిపాలిటీ స్థాయి నుంచి కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ కావడంతో నగర పరిధిలో 2007లో ఐదు కిలోమీటర్లలోపు ఉన్న నాలుగు అర్బన్ పంచాయతీల్లో మూడింటిని రాజీవ్‌నగర్, ఎమ్మార్‌పల్లె, తిమ్మినాయుడుపాలెం పంచాయతీలను కార్పొరేషన్ పరిధిలోకి కలిపేసుకున్నారు. శెట్టిపల్లె పంచాయతీ ఐదుకిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉందన్న కారణంగా విలీనం చేసుకోకుండా వదిలేశారు. దీంతో అర్బన్ పంచాయతీగా ఉన్నప్పటికీ నగర పరిధిలోకి చేరని ఏకైక పంచాయతీగా ఉండేది. తాజాగా శెట్టిపల్లె పంచాయతీ పరిధిలోని ఐదు గ్రామాలనూ తిరుపతి కార్పొరేషన్ పరిధిలోకి కలపడంతో పంచాయతీ పూర్తిగా రద్దయింది. గతంలో సాంకేతికంగా కలిపిన నాలుగు గ్రామాలు తిరిగి చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోకి వచ్చి చేరడంతోపాటు న్యూమంగళం పంచాయతీగా అవతరించింది.

కొత్త పంచాయతీకి పాత పాలకవర్గమే

పంచాయతీల పునర్విభజనలో భాగంగా శెట్టిపల్లె పంచాయతీతోపాటు కొత్తగా ఏర్పడిన మంగళం, సప్తగిరికాలనీ, రణధీర్‌పురం, తిరుమలనగర్ పంచాయతీలకు 2020 జనవరిలో ఎన్నికలు జరిపారు. ఐదు పంచాయతీలకు కొత్త పాలకవర్గాలు ఏర్పడ్డాయి. శెట్టిపల్లె పంచాయతీ తిరుపతి నియోజకవర్గం పరిధిలోని ఏకైక పంచాయతీగా మారింది. తాజాగా పంచాయతీని తిరుపతి కార్పొరేషన్‌లోకి విలీనం చేయడంతో పంచాయతీ రద్దయినా, పాలకవర్గం రద్దుకాలేదు. ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన న్యూ మంగళం పంచాయతీకి ఎన్నికలు జరిగే వరకు శెట్టిపల్లె పంచాయతీకి ఎన్నుకోబడిన పాలకవర్గం ఆధ్వర్యంలో పాలన జరుగుతుందని అధికారులు అంటున్నారు.

భూ సమస్యకు మోక్షం కలిగేనా..?

అసలు శెట్టిపల్లె పంచాయతీని కార్పొరేషన్‌లోకి విలీనం చేసిందే శెట్టిపల్లె భూముల సమస్యకు పరిష్కారం చూపడానికేనని పాలకులు చెబుతున్నారు. పంచాయతీని కార్పొరేషన్‌లోకి విలీనం చేసుకుంటే భూములు తుడా పరిధినుంచి కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయని, ఆపై భూములను ల్యాండ్‌పూలింగ్ ద్వారా అభివద్ధి చేయడం, రైతులకు, ఇళ్లస్థలాలు కొనుగోలుదార్లకు భూమిని పంచడం సులభమవుతుందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం తొలి అడుగ్గా పంచాయతీని కార్పొరేషన్‌లోకి విలీనం చేయడం పూర్తిచేశారు. రెండో అడుగుగా భూముల సమస్యలు పరిష్కరిస్తారనే ఆశతో రైతులు, ఇళ్ల స్థలాలు కొనుగోలుదార్లు ఎదురు చూస్తున్నారు. ఏళ్లుగా ఎదురు చూస్తున్న తమకు త్వరగా మేలు జరుగుతుందని భావిస్తున్నారు. ఎంతవరకు పరిష్కరిస్తారో వేచిచూడాల్సిందే.

విలీనంతో పన్నులు పెంచుతారన్న ఆందోళన

టీటీడీ వార్షిక బడ్జెట్ రూ 4,411.68 కోట్లు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

2023- 24 ఆర్థిక సంవత్సరానికి రూ 4,411.68 కోట్ల బడ్జెట్‌ను టీటీడీ ధర్మకర్తల మండలి ఆమోదించిందని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేసిందని ఆయన వివరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఈవో ఎవి ధర్మారెడ్డితో కలసి బుధవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వైవి సుబ్బారెడ్డి వెల్లడించిన వివరాలిలా..

ఫిబ్రవరి 15న టిటిడి ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. బడ్జెట్ ఆమోదంతో పాటు కొన్ని పరిపాలనాపరమైన నిర్ణయాలూ తీసుకున్నారు. అయితే ఇన్నాళ్లూ ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఈ వివరాలను వెల్లడించలేదు. కోడ్ ముగియడంతో ఉగాదిరోజు బడ్జెట్ వివరాలను వెల్లడించారు. విఐపి బ్రేక్ దర్శన సమయం మార్చినందువల్ల సామాన్య భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉండడంతో ఈ విధా నాన్నే కొనసాగించనున్నారు. కోవిడ్ తరువాత హుండీ ఆదాయం గణనీయంగా పెరిగింది. కోవిడ్‌కు ముందు ఏడాదికి రూ 1200 కోట్లు కానుకలు లభించేవి. కోవిడ్ తరువాత హుండీ ఆదాయం రూ 1500 కోట్ల దాకా పెరిగింది. బ్యాంకుల్లో ఉన్న టీటీడీ డిపాజిట్ల మీద వడ్డీ రేట్లు పెరిగాయి. భక్తుల కోరిక మేరకు కోవిడ్ సమయంలో వర్చువల్ సేవా టికెట్లు ఆన్లైన్‌లో జారీ చేశారు. ఆ తరువాత భక్తుల కోరిక మేరకు ఈ సేవలు కొనసాగించాలని నిర్ణయించారు. తిరుపతిలో నిర్మిస్తున్న శ్రీనివాస సేతు ఫ్లై ఓవర్ నిర్మాణం ఏప్రిల్ ఆఖరు నాటికి పూర్తి చేయించి ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని నిర్ణయించారు. అలిపిరి నుండి వకుళామాత ఆలయం వరకు కొత్తగా రోడ్డు మంజూరు చేశారు. ఏప్రిల్ 5న ఒంటిమిట్ట కోదండరామస్వామివారి కల్యాణోత్సవం సంద ర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారు. వేసవిలో మూడు నెలలు భక్తుల రద్దీ బాగా పెరిగే అవకాశం ఉన్నందువల్ల వి ఐ పి ల రెఫరల్స్ బాగా తగ్గించాలని నిర్ణయిం చారు. శ్రీవాణి టికెట్ల సంఖ్య తగ్గించి ఎక్కువమంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించాలని నిర్ణయం చేశారు. తిరుమలలో భక్తుల అవసరాలకు అను గుణంగా లడ్డూ కాంప్లెక్స్ వద్ద 30 అదనపు లడ్డూ కౌంటర్ల నిర్మాణానికి రూ 5.25 కోట్లు మంజూరు చేశారు. తమిళనాడు రాష్ట్రం ఉలందూరు పేటలో దాత విరాళంతో నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో రూ 4.70 కోట్లతో కొన్ని అభి వద్ధి పనులు చేపట్టడానికి నిర్ణయించారు. తిరుపతి లోని ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాల పడమరవైపు మూ డో అంతస్తు నిర్మాణం, ల్యాబ్ ఆధునీకరణ, గ్రం థాలయం, ఇండోర్ గేమ్స్ భవనాల నిర్మాణం తదితర పనుల కోసం రూ. 4.71 కోట్లతో టెండర్లు ఖరారు చేశారు. శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్ లో పని చేస్తున్న సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులతో కలిపి దర్శన వసతి, రాయితీపై రూ 20 చొప్పున నెలకు 10 లడ్డూలు అందించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో జెఇఒ సదా భార్గవి, ఎస్ఐ జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

గణనీయంగా పెరిగిన హుండీ ఆదాయం
'శ్రీ లక్ష్మీ శ్రీనివాస' సిబ్బందికి రాయితీపై లడ్డు



ఆన్‌లైన్‌లో జూన్ నెల టికెట్లు విడుదల

ప్రజాశక్తి - తిరుమల

జూన్ నెలకు సంబంధించిన 'ఈ' టిక్కెట్లను గురువారం ఉదయం 10 గంటలకు టీటీడీ విడుదల చేసింది. టీటీడీ అధికారిక వెబ్ సైట్ లో మాత్రమే భక్తులు టికెట్లు బుక్ చేసుకోవాలని ఆలయ అధికారులు సూచించారు. జూన్ నెలకు సంబంధించి తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు ఇవాళ్టి నుంచి విడుదల చేయనుంది. గురు, శుక్రవారం శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లతో పాటుగా అంగప్రదక్షిణం, వద్దులు, దివ్యాంగుల దర్శన కోటా టికెట్లను విడుదల చేయనున్నట్లు టీటీడీ ప్రకటించింది. కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లు ఉంటాయి. అదేవిధంగా, మిగతా ఆర్జితసేవా టికెట్లకు ఆన్‌లైన్ లక్కీడిప్ నమోదు ప్రక్రియను మార్చి 24న మొదలవుతుంది. వయోవద్ధులు, దివ్యాంగులు శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఏప్రిల్ నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను మార్చి 24న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ తగ్గింది. టోకెన్లు లేని వారికి సుమారు 15 గంటల సమయం పడుతోంది.

చెరుకు రైతుల ధర్నా

ప్రజాశక్తి-రేణిగుంట: శ్రీ వెంకటేశ్వర సహకార చక్కెర కర్మాగారం ముందు కర్మాగారాన్ని ప్రైవేటు చేతుల్లో పెట్టొద్దని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హేమలత ఆధ్వర్యంలో చెరుకు రైతులు గురువారం ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు లాభాలతో నడిచిన ఈ చక్కెర కర్మాగారం శిథిలావస్థకు చేరుకోవడం బాధాకరమన్నారు. కర్మాగారంపై ఆధారపడి ఎన్నో కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. కర్మాగారం మూతపడటానికి కారణం ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. కర్మాగారం మూత పడటంతో రైతులే కాక ఉద్యోగులు, కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. చుట్టుపక్కల ఉన్న చెరుకు రైతులందరూ చాలా దూరం వెళ్లి గిట్టుబాటు ధరలు లేక నష్ట పోతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చెరుకు కర్మాగారాన్ని పరిశీలించి క్రషింగ్ ప్రారంభమయ్యేలా చూడాలని చుట్టుపక్కల గ్రామ చెరుకు రైతులు మీడియా ద్వారా కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-దొరవారిసత్రం: జాతీయ రహదారిపై వాహనదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించాలని లేనిచో అట్టివారిపై చట్టపరమైన చర్యలు తప్పవని నాయుడుపేట రూరల్ సీఐ సోమయ్య అన్నారు. ఆయన గురువారం దొరవారిసత్రం మండల పరిధిలోని నెలబల్లి గ్రామ సమీపాన ఉన్న జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఆటోలు, ద్విచక్ర వాహనదారులను తనిఖీ చేసి వాహనాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రికార్డులు లేని వాహనాలకు ఫైన్లు విధించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించాలని, ఆటోలలో ప్యాసింజర్లను పరిమితమైనా ఎక్కించాలని తెలుపుతూ అవగాహన కలిగించారు. దొరవారిసత్రం ఎస్సై తిరుమలయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజనతో నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ ఇచ్చి, వివిధ ప్రైవేట్ పరిశ్రమలలో ఉపాధి కల్పిస్తామని స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ జి.శ్రీరాములు గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్థానిక ఐటిఐ కళాశాలకు స్కిల్ హబ్‌గా ఎంపిక చేశారన్నారు. ఈ స్కిల్ హబ్‌లో అసిస్టెంట్ ఎలక్ట్రిషన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ట్రైన్ బ్యూటీషియన్, స్వయం ఉపాధి దర్జీ కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు రిజిస్ట్రేషన్‌కు 7799300659, 9966508259, 8639808782 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఆన్లైన్‌లో https://pm kvy.skill india.gov. in / home లింక్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఏపీఎస్‌ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: మండలంలో తక్కువ ధరతో వేగవంతమైన సర్వీసును అందించే ప్రక్రియలో భాగంగా ఏపీఎస్‌ఆర్టీసీ కొరియర్, కార్గో సేవలను ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా సత్యవేడు ఆర్టీసీ డిపో మేనేజర్ కరణం వెంకటరమణ చేతుల మీదుగా గురువారం బస్టాండ్ ఆవరణంలో కార్గో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కొరియర్ సంస్థలకు పోటీగా విజయవంతంగా నడుస్తున్న ఆర్టీసీ కార్గో గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి మండలంలో ఏపీఎస్‌ఆర్టీసీ కార్గో సర్వీసులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో అన్ని జిల్లాలు, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, తెలంగాణ ప్రాంతాలకు ఇక్కడి నుండి వివిధ వస్తువులు మినహా పార్శిల్లు, కొరియర్లను మరియు సరుకులు ఎక్స్‌పోర్ట్, ఇంపోర్ట్ చేసుకోవచ్చని డిపో మేనేజర్ తెలిపారు. ఎస్‌టీఐ ఏయం మునికృష్ణ, టిజి 3 డియన్ వర్మ, కంట్రోలర్ రమణ, ఎస్‌టిఐ సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య, వరదయ్యపాలెం కార్గో మేనేజర్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌బికెఆర్‌ఐఎస్టి లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-కోట: మండలంలోని విద్యానగర్‌లో ఉన్న ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ చివరి సంవత్సరం చదువుతున్న కంప్యూటర్, ఐటీ విద్యార్థులకు బెంగళూరుకు చెందిన ల్యూమెన్ టెక్నాలజీస్ వారు ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికకు ముందుగా వీరు ఆన్ లైన్ లో పరీక్షను నిర్వహించారు. ఆన్‌లైన్ లో ఎంపికైన విద్యార్థులకు హ్యాక్ థాన్ విధానంలో రెండవ రౌండ్ నిర్వహించారు. అనంతరం వీరికి టెక్నికల్ హెచ్‌ఆర్ రౌండ్లను నిర్వహించి 7 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రాంగణ ఎంపిక అధికారి కిషంధర్ తెలిపారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.7.5 లక్షలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కళాశాల డైరెక్టర్ వి.విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రాంగణ ఎంపికలు తక్కువగా ఉన్నప్పటికీ కళాశాలకు ఇప్పటివరకు 26 కంపెనీలు వచ్చాయన్నారు. అధిక వేతనంతో ఎంపికైన కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు లక్ష్మీశ్వర, వర్షిత, రమాదేవి, మునీష్, ధనశేఖర్, చైతన్య, దొరసాని లను ఆయన అభినందించారు.

సీనియర్ ఫోటోగ్రాఫర్ రమేష్ దంపతులకు ఉగాది పురస్కారం

మంచి పౌష్టికాహారం తీసుకోవాలి

పుత్తూరు టౌన్‌లో...

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉండడానికి మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని పుత్తూరు సిడిపిఒ పద్మజ పేర్కొన్నారు. గురువారం పరమేశ్వర మంగళం అంగన్వాడీ కేంద్రం ఆవరణలో పోషకాహార మేలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలతో పోషక ఆహార పదార్థాలను తయారు చేసి స్టాళ్ళు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు ఈ స్టాల్స్ ను సందర్శించి చిరుధాన్యాలతో చేసిన వంటకాలను రుచి చూసి, తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. సూపర్‌వైజర్లు రోజా, రమణి, కష్ణవేణి, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సిడిపిఒ ఫర్జానా ఆదేశాలతో మండలంలోని నెలవాయి, కళత్తూరు వేట్టు పంచాయితీలలో అంగన్వాడీ సూపర్‌వైజర్ భారతి అధ్యక్షతన గురువారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ ఈ పోషణ పక్వాడ కార్యక్రమాన్ని మార్చి 20 నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్లు కె రత్నమ్మ, శిల్ప, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరు రూరల్: తల్లిదండ్రులు పిల్లలకు పరిశుభ్రమైన ఆహారం అందించేందుకు కషి చెయ్యాలని ఐసీడీఎస్ గూడూరు సిడిపిఒ షేక్ మెహబూబీ సూచించారు. గూడూరు ఐసీడీఎస్ సెక్టార్ పరిధిలోని చవటపాలెం అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమం సిడిపిఒ మెహబూబీ అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. ప్రొటీన్లు, విటమిన్లు, కార్బోహైడ్రేట్ కలిగిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్నట్లు ఇళ్లల్లో పిల్లలకు అలాంటి ఆహారాన్ని అందించేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ ఎల్.స్వరూపారాణి, అంగన్వాడీ కార్యకర్తలు కష్ణవేణి, యశోద, వాణి, ఏఎన్ఎం స్వరూప, అశా వర్కర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

కోట: రోజూ చిరుధాన్యాలు తీసుకుంటే సరైన పోషకాలు లభ్యమవుతాయని సూపర్ వైజర్ కవిత అన్నారు. ఈ సందర్భంగా గురువారం కోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని చిట్టేడు అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ అంగన్వాడీ ద్వారా అందే పౌష్ఠికాహారం తప్పకుండా గర్భిణులు, బాలింతలు ఉపయోగించుకుంటే రక్తహీనతకు తలెత్తకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం శ్యామల, అంగన్వాడీ కార్యకర్తలు సునీత, జయశ్రీ, సుదామాధవి, రేణుక, ఆశ, స్వాతి, మనెమ్మలు పాల్గొన్నారు.

25, 26 తేదీలలో అంతర్ జిల్లాల షటిల్ పోటీలు

ప్రజాశక్తి-గూడూరు రూరల్: ఈ నెల 25, 26 తేదీలలో గూడూరు పట్టణంలోని హెచ్‌డీ ఎరీనా ఇండోర్ స్టేడియంలో అంతర్ జిల్లాల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు స్టేడియం నిర్వాహకులు హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం గూడూరు పట్టణంలోని తాళమ్మ దేవాలయం సమీపంలో ఉన్న హెచ్‌డీ ఎరీనా ఇండోర్ స్టేడియం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌డీ ఎరీనా ఇండోర్ స్టేడియం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాన్ మెడలిస్ట్, 45 ప్లస్ రెండు విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలు పొందిన జట్లకు షీల్డులు, నగదు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు నాగేంద్ర రెడ్డి, రవి మాట్లాడుతూ నెల్లూరు, తిరుపతి జిల్లాల క్రీడాకారులు పాల్గొని క్రీడాపోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైఎస్‌బీఏ అధ్యక్షులు షేక్ జమాలుల్లా, కోదండపాణి, నాగేంద్ర రెడ్డి, రవి, సురేష్, మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

టూరిస్ట్ బస్టాండ్ వేలం ఆదాయం రూ.2.55 కోట్లు

ప్రజాశక్తి-తిరుచానూరు: స్థానిక గ్రామ పంచాయతీ టూరిస్ట్ బస్టాండ్ వేలంలో రూ. 2,55,03000 ఆదాయం వచ్చినట్లు తిరుపతి రూరల్ మండలం ఈఓపీఆర్డీ నీలకంఠేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ వేలం ఈఓపీఆర్డీ నీలకంఠేశ్వర్ రెడ్డి, పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో గురువారం కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ వేలాన్ని నాగిరెడ్డి అండ్ కో కంపెనీ రూ.2,55,03000 లకు దక్కించుకుంది. ఈ సందర్భంగా ఈఓపీఆర్డీ నీలకంఠేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ టూరిస్ట్ బస్టాండ్ 2023-2024 సంవత్సరానికి సంబంధించి సర్కారు పాట రూ. 2,07,05,000 లతో ప్రారంభం కాగా బహిరంగ వేలంలో గుత్తేదారులు నాగిరెడ్డి, దేవేందర్ నాథ్ రెడ్డిలు పాల్గొనగా నాగిరెడ్డి అండ్ కంపెనీ దక్కించుకున్నట్లు తెలిపారు. అదే విధంగా పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ సంబంధించి ఎవరూ వేలంలో పాల్గొనడానికి రానందున మళ్లీ రీటెండర్ పిలుస్తామని అన్నారు. ఈ వేలంలో సర్పంచ్ రామచంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశాలల్లో సైకాలజిస్ట్‌లను నియమించాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సమాజంలో ప్రజల మానసిక రుగ్మతలు తొలగించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడానికి ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కృషి చేస్తుందని అసోసియేషన్ జాతీయ అధ్యక్షురాలు, ప్రముఖ సైకోథెరపిస్ట్ పద్మా కమలాకర్ అన్నారు. గురువారం తిరుపతి నగర పరిధిలోని ఎన్‌జిఒ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తిరుపతి కార్యాలయాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టాలను తట్టుకోలేక పెద్దలు, ఒత్తిడిని తట్టుకోలేక పిల్లలు నేడు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అలాంటి వారికి సైకాలజీ కౌన్సిలింగ్ ఎంతో అవసరమన్నారు. హత్యలు, అత్యాచారాలు, దొంగతనాలు చేసే వారికి కూడా సైకాలజీ కౌన్సిలింగ్ ఎంతగానో ఉపయుక్తమై మామూలు మనుషులుగా ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దవచ్చన్నారు. ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంలో సైకాలజిస్టులు కలిసి ఆరోగ్యకరమైర సమాజ నిర్మాణానికి ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ కిషోర్ కుమార్, సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ వి.జనార్దనం, గౌరవ సలహాదారు వీరకిరణ్, ప్రెసిడెంట్ రాధా, జనరల్ సెక్రటరీ రేవతి, ట్రెజరర్ మౌనిక, వైస్‌ప్రెసిడెంట్ నీలావతి, జాయింట్ సెక్రటరీ అప్పారావు, గణేష్ మూర్తి, సోమ జనార్ధన్, లోకేష్‌కుమార్, పీఎం రాజశేఖర్ రెడ్డి, పి.వాణి, పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని పారిశుధ్య పనులను, రహదారులను ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలను గురువారం స్థానిక పురపాలక సంఘ కమిషనర్ కేఎల్ఎంఎన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది వ్యాపారులు రోడ్డుకు అడ్డంగా దుకాణాలు ఏర్పాటు చేసుకున్నందున ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అనంతరం వాటిని కమిషనర్ ఆధ్వర్యంలో తొలగించారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే పనులు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదన్నారు. అలాగే హోటల్, స్ట్రీట్ ఫుడ్ యజమానులు పరిశుభ్రతను పాటించాలన్నారు. మిగిలిన పదార్థాలను ఫ్రిజ్‌లో నిల్వ చేసి ప్రజలకు అందించకూడదన్నారు. సచివాలయ సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

సిఎంఎ ఫలితాల్లో ఎమరాల్డ్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ కలకత్తా వారు విడుదల చేసిన సిఎంఎ ఇంటర్ కోర్సు ఫలితాల్లో తిరుపతి నగర పరిధిలోని ఎమరాల్డ్స్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారని గురువారం కళాశాల డైరెక్టర్లు ఇ.గిరిధర్, కె.విశ్వనాథ్ తెలిపారు. ఈ ఫలితాల్లో 63.87 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. కె.హేమశ్రీ 461, బి.జయసూర్య 437, కె.రీతిక 436, వి.శిరీష 428, ఆర్.చైతన్య 400 మార్కులను సాధించారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, అధ్యాపక సిబ్బందిని, డైరెక్టర్లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్లు మునిరత్నం, నాధముని, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగల అరెస్ట్

ప్రజాశక్తి-నాగలాపురం: ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడిన నలుగురిని అరెస్ట్ చేసినట్లు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో పుత్తూరు డీఎస్పీ రామరాజు తెలిపారు. డీఎస్పీ కథనం మేరకు వివరాలు... మండల పరిసర గ్రామాలకు చెందిన అజయ్(28), వినోద్ కుమార్(20), విష్ణు(19), పార్ధ(32)లు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ హనుమంతప్ప, సిబ్బంది హనీఫ్, దివాకర్, గోపీనాద్, కుప్పారావుతో కలిసి నాగలాపురం బైపాస్ తూర్పు ఆర్చ్ వద్ద నిందితులను పట్టుకొని వారి వద్ద నుండి 11 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. అనంతరం దొంగలను పట్టుకోవడంలో ప్రత్యేక కృషి చేసిన సిఐ శివ కుమార్ రెడ్డి, ఎస్ఐ హనుమంతప్పలను డీఎస్పీ అభినందించారు. సత్యవేడు సీఐ శివ కుమార్ రెడ్డి, నాగలాపురం ఎస్ఐ హనుమంతప్ప, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అదుపుతప్పి ఆటో బోల్తా

ప్రజాశక్తి-బాలాయపల్లి: వెంకటగిరి-గూడూరు రోడ్డు మార్గం లోని చుట్టిపాత బస్ షెల్టర్ సమీపంలో గురువారం మధ్యాహ్నం అదుపుతప్పి ఆటో బోల్తా పడిన సంఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. 108 సిబ్బంది సమాచారం మేరకు... నెల్లూరు నుంచి వెంకటగిరి రూరల్ మండలం యాతలూరు గ్రామానికి ఓ ఓ శుభకార్యం పనిమీద వెళుతూ ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో లక్ష్మీ తులసికి కాలు విరిగినట్లు, లక్ష్మమ్మ చేతికి తీవ్రగాయాలైనట్లు చెప్పారు. వీరిని చికిత్స నిమిత్తం 108లో గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-కోట: మండలంలోని నెల్లూరు పల్లి కొత్తపాళెం గ్రామంలో అర్చకత్వంతో జీవనం సాగిస్తూ ప్రమాదవశాత్తు తుంటి ఎముక ఆపరేషన్ జరిగి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న కోన సాయిబాబుకి శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సాయం, ఫలసరుకులు విశ్రాంత ఉపాధ్యాయులు నారాయణరావు, సూ రంరాజు నాగరాజులు అందజేశారు. అరసి నరేష్ శర్మ, సుశాం తి, రాజా, మీనాక్షి, పవన్, వెంకటేశ్వర్లు, చలపతి స్వామి పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న వెలగపల్లి

ప్రజాశక్తి-గూడూరు టౌన్: ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరిగింది. గురువారం వెలగపూడిలోని తాత్కాలిక శాసన సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో స్థానిక శాసన సభ్యులు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని వినియోగించుకోవడం బాధ్యత అని పేర్కొన్నారు.

ఏఎంసీ ఛైర్మన్‌గా సంధ్య

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఉగ్గుమూడి సంధ్యను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. సంధ్య వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉగ్గుమూడి గురునాథం కోడలు కావడం గమనార్హం. ఉగ్గుమూడి గురునాథం గత 40 ఏళ్లుగా రాజకీయాల్లో క్రియాశీలకం ఉన్నారు. ఆయన సేవలను గుర్తించిన వైసీపీ అధిష్టానం కుటుంబంలో ఒకరికి నామినేటెడ్ పదవి ఇచ్చేందుకు సుముఖత చూపింది. ఇందులో భాగంగానే ఆయన కుమారుడు రాజశేఖర్ భార్య సంధ్యను (బి.టెక్) వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమిస్తూ వైసీపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

అమిత్ షా పేరు వాడితే సహించం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ల్యాంకో పరిశ్రమకు కేంద్ర మంత్రి అమిత్ షా పేరు వాడితే సహించబోమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ హెచ్చరించారు. ల్యాంకో పరిశ్రమ చిందేపల్లి రోడ్డును మూసి వేసి గేటు ఏర్పాటు చేయడాన్ని తాము ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. ల్యాంకో తీరుకు వ్యతిరేకంగా, చిందేపల్లి గ్రామస్తులకు మద్దతుగా గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. వెంటనే గేటును తొలగించాలని ఆనంద్ డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు మేళాగరం సుబ్రహ్మణ్యం రెడ్డి, ప్రసాద్, బాలగురవయ్య, కోనేటి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ ఉన్నత పాఠశాల 51వ వార్షికోత్సవం

ప్రజాశక్తి-తిరుమల: స్థానిక శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల 51వ వార్షికోత్సవం పాఠశాల ప్రాంగణంలో మధ్యాహ్నం 3.30 గంటలకు మార్చి 24వ తేదీ శుక్రవారం జరగనుంది. మద్రాస్ ఐఐటి డైరెక్టర్ ఆచార్య వి.కామకోటి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. ప్రత్యేక అతిథులుగా రేమాండ్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సంజీవ్ శరిన్, సింఘానియా విద్యాసంస్థల డైరెక్టర్ రేవతి శ్రీనివాసన్ విచ్చేస్తారు. ఈ సందర్భంగా వసుధైవ కుటుంబం పేరిట నత్యరూపకాన్ని ప్రదర్శిస్తారు. టిటిడి ఉన్నతాధికారులు పాల్గొంటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

క్యాంప్ రాజకీయాలను వైసిపి నేతలే ఛీ కొట్టారు

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన పంచుమర్తి అనురాధకు తిరుపతి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ సుగుణమ్మ అభినందనలు తెలిపారు. అనంతరం ఆమె సీఎం జగన్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు మాదే అన్న సీఎం నమ్మకం లేక క్యాంపులు పెట్టి, ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టినా ఫలితం లేకుండా పోయిందన్నారు. నీ ఎమ్మెల్యేలే నిన్ను నమ్మం అంటూ టిడిపికి జై కొట్టారు. జగన్ రెడ్డి నీవు ఒక్క ఛాన్స్ పేరుతో చేసిన మోసం, బటన్ నొక్కుడు పేరుతో చేస్తున్న దగాపై ప్రజలంతా క్లారిటీతో ఉన్నారు. అభివద్ధి కావాలనుకుంటున్న వారంతా అభివద్ధికై ఆరాటపడుతున్న ప్రజలంతా నిన్ను తరిమికొట్టి ప్రజా ప్రభుత్వమైన చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు.

బహిరంగ ప్రకటన

చోళ మండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, తిరుపతి శాఖ, బ్రాంచ్ మేనేజర్ గారి వారి సూచనలు మేరకు తెలియజేయడమేమనగా నా క్లయింట్ ఎ.హరినాథ్ గారి కుమారుడు ఎ.మధు గారి యొక్క ఒరిజినల్ విక్రయ దస్తావేజు నెం.1120/1992, తేది. 03.08.1992, పుత్తూరు నందు దారిపోయినది. సదరు విషయమై పుత్తూరు పోలీసు స్టేషను నందు ఫిర్యాదు చేయగా వారు 18.03.2023న "నాన్ ట్రేసబుల్" సర్టిఫికేట్‌ను జారీ చేసియున్నారు. సదరు పత్రము ఎవరికైనా దొరికిన యెడల ఈ ప్రకటన వెలువబడిన ఏడు రోజులలోపుఈ దిగువ తెలిపిన చిరునామాకు తెలియజేయగలరు. గడువు అనంతరం వచ్చు అభ్యంతరములు ఆక్షేపణలు పరిశీలించబడవు. తదుపరి రుణమంజూరి పరిశీలించబడును.

SCHEDULE: Chittoor District, Sri Tirupati Balaji Regn.District, Puttur Sub-District, Puttur mandal, No.30, Puttur town, Netham village, old Ward No.31, new Ward No.31, S.No.17/6, Plot No.56, measuring East to West 41 feet or 12.496 mts; North to South 25.25 feet or 7.696 mts; admeasuring 1035.25 sq.feet or 115.027 sq.yards, bounded on: **East:** Street; **West:** Site belonging to P.Pedda Mandadi; **North:** Thatched house belonging to P.Subramanyam; **South:** Thatched house belonging to A.Krishna Mandadi;

ఎ.సుదర్శన బాబు, అడ్వకేట్,
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, తిరుపతి. సెల్ 9849509162

మహారాజ రాజశ్రీ సూళ్ళురుపేట అడిషనల్ మెజిస్ట్రేటు వారి కోర్టులో
C.C. NO. 26 / 2021
మాణిక్యం నాగేశ్వరరావు .....కంప్లయినెంటు
Vs
దావులూరు అరుణ .....ముద్దాయి
To
దావులూరు అరుణ W/o సురేష్, డోర్‌నెంబరు. 9-3-17, పొట్టి శ్రీరాములు వీధి, సూళ్ళురుపేట పోస్టు, టౌన్ మరియు మండలం. తిరుపతి జిల్లా.
నోటీసు
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా క్లంప్లయినెంటు మీ మీద చెక్కు కేసు వేసి మీకు నోటీసులు పలుమార్లు పంపినను జారీ కానందున పై కోర్టువారు మీకు నోటీసు జారీ చేయమని కోరుతూపై కోర్టువారు మీకు హాజరు నిమిత్తం వాయిదా తే:04-04-2023దిన వేసి వున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 గం||లకు హాజరై మీకున్న అభ్యంతరములను మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని తెలుపుకొనవచ్చును. లేనిచో మీ పరోక్షమున ఏమియును లేదని పై కేసులో కోర్టు వారు తీర్మానించెదరు.
కంప్లయినెంటు తరపు న్యాయవాది
V.V. RAMANA RAO,
M.A., B.L, PGD B.A, IR & P.H
Advocate Notary
KOTAPOLUR (Vill & Po.),
SULLURPET (Md.), Pin ; 524 123
Tirupati (Dt). A.P.
Cell: 9676322552

మహారాజ రాజశ్రీ సూళ్ళురుపేట అడిషనల్ మెజిస్ట్రేటు వారి కోర్టులో
C.C. NO. 195 / 2021
దేశు బాలక్రిష్ణ .....కంప్లయినెంటు
Vs
దావులూరు అరుణ .....ముద్దాయి
To
దావులూరు అరుణ W/o సురేష్, డోర్‌నెంబరు. 9-3-17, పొట్టి శ్రీరాములు వీధి, సూళ్ళురుపేట పోస్టు, టౌన్ మరియు మండలం. తిరుపతి జిల్లా.
నోటీసు
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా క్లంప్లయినెంటు మీ మీద చెక్కు కేసు వేసి మీకు నోటీసులు పలుమార్లు పంపినను జారీ కానందున పై కోర్టువారు మీకు నోటీసు జారీ చేయమని కోరుతూపై కోర్టువారు మీ హాజరు నిమిత్తం వాయిదా తే:04-04-2023దిన వేసి వున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 గం||లకు హాజరై మీకున్న అభ్యంతరములను మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని తెలుపుకొనవచ్చును. లేనిచో మీ పరోక్షమున ఏమియును లేదని పై కేసులో కోర్టు వారు తీర్మానించెదరు.
కంప్లయినెంటు తరపు న్యాయవాది
V.V. RAMANA RAO,
M.A., B.L, PGD B.A, IR & P.H
Advocate Notary
KOTAPOLUR (Vill & Po.),
SULLURPET (Md.), Pin ; 524 123
Tirupati (Dt). A.P.
Cell: 9676322552

మహారాజ రాజశ్రీ సూళ్ళురుపేట అడిషనల్ మెజిస్ట్రేటు వారి కోర్టులో
C.C. NO. 189 / 2021
దేశు బాలక్రిష్ణ .....కంప్లయినెంటు
Vs
దావులూరు అరుణ .....ముద్దాయి
To
దావులూరు అరుణ W/o సురేష్, డోర్‌నెంబరు. 9-3-17, పొట్టి శ్రీరాములు వీధి, సూళ్ళురుపేట పోస్టు, టౌన్ మరియు మండలం. తిరుపతి జిల్లా.
నోటీసు
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా క్లంప్లయినెంటు మీ మీద చెక్కు కేసు వేసి మీకు నోటీసులు పలుమార్లు పంపినను జారీ కానందున పై కోర్టు మీకు నోటీసు జారీ చేయమని కోరుతూపై కోర్టువారు మీ హాజరు నిమిత్తం వాయిదా తే:27-03-2023 దిన వేసి వున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 గం||లకు హాజరై మీకున్న అభ్యంతరములను మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని తెలుపుకొనవచ్చును. లేనిచో మీ పరోక్షమున ఏమియును లేదని పై కేసులో కోర్టు వారు తీర్మానించెదరు.
కంప్లయినెంటు తరపు న్యాయవాది
V.V. RAMANA RAO,
M.A., B.L, PGD B.A, IR & P.H
Advocate Notary
KOTAPOLUR (Vill & Po.),
SULLURPET (Md.), Pin ; 524 123
Tirupati (Dt). A.P.
Cell: 9676322552

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి ఈస్ట్ పోలీస్‌స్టేషన్ కూడలిలో ఉగాది, ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి నగర పరిధిలోని చిల్లీస్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ ఛైర్మన్ ఆంజి ఉచిత చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని గురువారం ఈస్ట్ డిఎస్‌పి మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తిరుపతి ప్రజలు, తిరుపతికి వచ్చే యాత్రికులకు దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడానికి చిల్లీస్ ఛైర్మన్ ఆంజి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈస్ట్ పోలీస్‌స్టేషన్ సిఐ శివప్రసాద్‌రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

ప్రజాశక్తి-కోట: మండలంలోని ప్రభుత్వ బీసీ బాలుర, బాలికల హాస్టల్ విద్యార్థులకు బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా యువజన అధ్యక్షులు అత్తిరాల కిరణ్ కుమార్ గౌడ్, ఆం.ప్ర బీసీ విద్యార్థి సంక్షేమ సంఘం రాయలసీమ అధ్యక్షులు గంగోరు వాసు కుమార్ అధ్వర్యంలో పది పరీక్షల నిమిత్తం పరీక్ష సామగ్రి, పెన్నులు, పెన్సిల్, స్కేల్ మొదలైనవి గురువారం పంపిణీ చేశారు. ఎన్‌వి రమణయ్య, ఎన్ డీసీసీ బ్యాంక్ డైరెక్టర్, గూడూరు డివిజన్ ఏబీసీడబ్ల్యూ జే.వెంకటేశ్వర్లు, వసతి గహ సంక్షేమ అధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు: ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమీషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి సహకారంతో గురువారం మండలంలోని చిట్టత్తూరు, శ్రీకాళహస్తి పట్టణంలోని రాజా ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ప్యాడ్, పెన్, పెన్సిల్ అందజేశారు. ఐఎఫ్‌టీయూ నేత రాపూరు సుబ్రహ్మణ్యం, బాలాజీ రెడ్డి, ధన శేఖర్, సుబ్రహ్మణ్యం, వరప్రసాద్, వాసు, పూర్ణ, మయూర్, గిరి, మనోజ్, హరీష్, దినేష్, లితీష్, వినయ్, ధనుష్, కలవగుంట భరత్ రెడ్డి యువత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర కీలకమైంది: సతీష్‌రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దేశాభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర కీలకమైందని కేంద్ర రక్షణ శాఖ సాంకేతిక సలహాదారు జి.సతీష్ రెడ్డి అన్నారు. గురువారం తిరుపతి-కరంబాడి మార్గంలోని శ్రీ వేంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో 'సామాజిక అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర' అనే అంశంపై కళాశాల ఇసిఇ విభాగం ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు రక్షణశాఖ సలహాదారు జి.సతీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో మాట్లాడారు. ప్రపంచంలో భారతదేశం బలమైనదిగా గుర్తింపు సాధించిందన్నారు. గత 10 ఏళ్లుగా అన్ని రంగాల్లో అభివృద్ధి వేగంగా జరిగిందన్నారు. దేశ రక్షణశాఖ సాంకేతికంగా అభివృద్ధి సాధించిందన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని కళాశాల ప్రిన్సిపల్ ఎన్.సుధాకరరెడ్డి కోరారు. విద్యార్థులు వారివారి విభాగాలలో రాణిస్తూ నూతన సాంకేతికతపై పట్టు సాధించాలని ఇసిఇ విభాగాధిపతి డి.శ్రీనివాసుల రెడ్డి సూచించారు. దేశ రక్షణశాఖలో కీలకమైన భాధ్యతలు నిర్వర్తిస్తున్న సతీష్‌రెడ్డి తమ కళాశాలను సందర్శించడం సంతోషంగా ఉందని కళాశాల ఛైర్మన్ ఎ.గంగిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు ప్రకాష్, ప్రదీప్ అంబవరం పాల్గొన్నారు.